



● పాఠశాలలకు చేరిన పాఠ్య పుస్తకాలు



● జిల్లా కేంద్రంలో పాఠశాల ఆవరణను శుభ్రం చేస్తున్న సిబ్బంది

- నేటి నుంచే పాఠశాలల పునః ప్రారంభం
- అసంపూర్తిగానే కనిపిస్తున్న అదనపు గదుల పనులు
- ఆరుబయట చదువులతో మళ్లీ ఆగమాగమే..
- ఏజెన్సీ పాఠశాలల్లో మరీ అధ్వానపు పరిస్థితులు
- అధికారులకు కరువైన ముందుచూపు
- జిల్లావ్యాప్తంగా మొత్తం 739 పాఠశాలల ఉండగా.. వీటి పరిధిలో 47,809 మంది విద్యార్థులు

సమస్యల్లో.. సర్కారు బడి!

ఆదిలాబాద్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సర్కారు బడుల్లో ఇంకా సమస్యలే కనిపిస్తున్నాయి. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టక పోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులు ఇంకా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అయినా ఇంకా అదనపు గదుల నిర్మాణం, ఇతర మరమ్మతు పనులు నిలిచి పోయాయి. ప్రభుత్వం నిధుల విడుదలలో తీవ్ర జాప్యం చేయడంతో పనులు పూర్తిగా నిలిచి పోయినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభంకావడంతో పనులు చేపట్టేందుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. వేసవి సెలవులు పూర్తి కావడంతో తిరిగి గురువారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. ఈనెల 6 నుంచి చేపట్టిన బడిబాట కార్యక్రమం జూన్ 19 వరకు కొనసాగనుంది. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2550 మంది విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే సర్కారు బడులు సమస్యలతోనే విద్యార్థులకు స్వాగతం పలుకనున్నాయి. జిల్లాలో ఉన్నత పాఠశాలలు 120, ప్రాథమిక పాఠశాలలు 500, ప్రాథమికోన్నత పాఠశాలలు 119 మొత్తం 739 పాఠశాలల ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 47,809 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పదేపదే హెచ్చరించినా.. ఆశించిన స్థాయిలో పనులు ముందుకు సాగడం లేదంటున్నారు. ఈసారి కూడా ఇబ్బందులతోనే చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

చేతులెత్తేస్తున్న కాంట్రాక్టర్లు

అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద చేపట్టిన పనులు ఇంకా అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. జిల్లాలో అన్ని పాఠశాలల్లో పనులను ప్రారంభించిన మెజార్టీ పాఠశాలల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్, ప్రహరీ నిర్మాణం, ఫ్లోరింగ్, మంచి నీటి వసతి పనులు పూర్తి అయినట్లు కనిపించడం లేదు. అదనపు గదుల నిర్మాణంలో అడుగు ముందుకు పడడం లేదు.



ఏడాది కాలంగా బిల్లుల చెల్లింపులు లేకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లు పనులు చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు. గతంలో ఉన్న గదులను కూల్చివేసి కొత్త గదుల నిర్మాణ పనులను చేపట్టిన పూర్తికాక పోవడంతో ఆరుబయటనే చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని విద్యార్థులు వాపోతున్నారు. వేసవి సెలవుల్లోనే మిగిలిపోయిన పనులను పూర్తి చేయాల్సి ఉండగా.. అధికారులు ప్రభుత్వం పట్టించుకోలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లోనైతే కనీసం మరుగుదొడ్లు, కిచెన్ షెడ్, ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు కనిపించడం లేదు. దీంతో ఆరు బయటనే విద్యార్థులు అత్యవసరాలను తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమ్మఆదర్శ పాఠశాల కార్యక్రమంతో కొత్త ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, నిధుల కొరతతో ఇలాంటి పరిస్థితికి దారి తీస్తుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

పండుగ వాతావరణంలో ప్రారంభిస్తాం

: శ్రీనివాస్ రెడ్డి, డీఈవో, ఆదిలాబాద్

ప్రభుత్వ పాఠశాలలను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తాం. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వాగతం పలుకుతారు. కొన్ని చోట్ల అసంపూర్తిగానే అదనపు గదుల నిర్మాణ పనులు ఉన్నా.. సర్దుబాటు చేస్తున్నాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం. ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చాం. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తున్నాం.

మళ్లీ చెట్ల కిందే చదువులు

ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా తరగతి గదులు అందుబాటులో లేకపోవడంతో మళ్లీ చెట్ల కిందనే చదువులు కొనసాగించే పరిస్థితి కనిపిస్తుంది. ఈసారి కూడా ఒక్కో తరగతి గదిలో రెండు, మూడు క్లాసుల విద్యార్థులను కూర్చోబెట్టి పాఠాలు చెప్పే పరిస్థితి ఉందని ఉపాధ్యాయులు

(తరువాయి 6వ పేజీలో...)

ఫటా..ఫట్...

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా వసతులు

● మహ్మద్ హుస్సేన్, ఎంఈవో, బోథ్



ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా వసతులు ఉన్నాయా?

అధికారి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా వసతులను కల్పించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు పుస్తకాలు చేరాయా?

అధికారి: ప్రభుత్వపరంగా మంజూరైన పాఠ్య పుస్తకాలను అన్ని ప్రభుత్వ పాఠశాలకు చేరవేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: ఏకరూప దుస్తులు పంపిణీ చేశారా?

అధికారి: ప్రభుత్వం గత నెల రోజుల క్రితమే విద్యార్థులకు అవసరమైన దుస్తుల గుడ్డను సరఫరా చేయడం జరిగింది. అంతేకాకుండా వాటిని మహిళా సమాఖ్యలకు సరఫరా చేశాం.

ఆంధ్రజ్యోతి: మహిళా సంఘాల వారు డ్రెస్సులను సిద్ధం చేశారా?

అధికారి: ప్రభుత్వపరంగా వచ్చిన గుడ్డను మహిళా సమాఖ్య వారికి అందించడంతో వారు వాటిని కుట్టించి తమ కార్యాలయంలో అందజేశారు.

ఆంధ్రజ్యోతి: కుట్టించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారా?

అధికారి: పెద్ద మొత్తంలో మహిళా సంఘాల వారు ఏకరూప దుస్తులను కుట్టించి తమ కార్యాలయంలో అందించడం జరిగింది. అయితే వాటిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చేరవేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: మౌలిక వసతులు కల్పించారా?

అధికారి: వసతులు లేని పాఠశాలలను గుర్తించి 'మన ఊరు-మన బడి' కార్యక్రమంలో మూత్రశాలలు, తాగునీటి వసతి కల్పించడం జరిగింది. అలాగే ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులను ఆకర్షించే విధంగా సిద్ధం చేసి ఉంచాం.

- బోథ్, జూన్ 11(ఆంధ్రజ్యోతి)



రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో రమేష్

పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలి

ఇంద్రవెల్లి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో సందర్శించి పారిశుధ్యం లోపించకుండా చూడాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జీవన్ రెడ్డి, పంచాయతీ ఈవో సంజీవ్ రావు, పంచాయతీ సిబ్బంది జైస్వాల్ శంకర్ లాల్, ఇద్రిష్, గాయక్ వాడ్ నారాయణ, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి బస్సు పాసుల జారీ

బోథ్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఈ నెల 12వ తేదీ గురువారం నుంచి వివిధ పాఠశాలను, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులను జారీ చేస్తున్నట్లు నిర్మల్ డిపో మేనేజర్ పండరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 12 సంవత్సరాల లోపు విద్యార్థులకు 20కి.మీ. వరకు ఉచిత బస్ పాసు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పూర్తి వివరాలకు నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లోని కంట్రోలర్ పాయింట్ వద్ద తెలుసుకోవాలని ఆయన సూచించారు.

స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలి : బీజేపీ

సిరికొండ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): సిరికొండ మండలంలో బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమోల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిశక్తివంతమైన నాయకుడు నరేంద్రమోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలన్ని భారత్ వైపు చూస్తున్నాయన్నారు. దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కేంద్రప్రభుత్వ ప్రజలకు అందిస్తున్న పథకాలు ప్రతీ ఒక్కరికి వివరించాలని అన్నారు. గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతం దిశగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ అమృత్ రావు, గోర్బండ్ బాలాజీ, బీజేవైఎం అధ్యక్షుడు మాటే నాందేవ్, భగవాన్, సోదర్ వాడ్ కృష్ణ కుమార్, పెంట గంగాధర్, బండు, తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం.. సన్నద్ధత లోపం!!

● ఈ-పాస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయక ఇబ్బందులు ● గంటల తరబడి లైన్లో వేచి ఉంటున్న లబ్ధిదారులు

ఇచ్చోడ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాల్సి ఉన్నా.. అందుకోసం పౌర సరఫరాల శాఖ పూర్తిస్థాయిలో సమాయత్తమైనట్లు కనిపించడం లేదు. ఎందుకంటే.. ఒక్కో లబ్ధిదారు ఒకేసారి వేలిముద్ర వేయడం ద్వారా మూడు నెలల బియ్యాన్ని తూకం వేసి ఇచ్చేలా ఈ-పాస్ యంత్రాల సాఫ్ట్‌వేర్‌ను ఇప్పటి వరకు అప్‌డేట్ చేయలేదు. దీంతో మూడు నెలల రేషన్ పంపిణీలో ఆలస్యాన్ని ఆరికట్టేందుకు ఈ-పాస్ సాఫ్ట్‌వేర్ నిబంధనలను సడలించాలని మండలంలోని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు. అంతేకాకుండా వర్షాకాలంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడోద్దని జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఈనెల ఒకటో తేదీ నుంచి పంపిణీ చేస్తున్నారు. అసలే సన్న బియ్యం.. ఆపై పోర్టబులిటీ ఉన్నందున ఎక్కడ తమ సమీప దుకాణంలోని బియ్యం అయిపోతాయోనని.. లబ్ధిదారులు చౌక ధరల దుకాణాలకు వరుస కడుతున్నారు. ఒకేసారి లబ్ధిదారులు పోటెత్తడతో సర్వర్ సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్క రోజుకు గ్రామాల్లో అయితే 30 నుంచి 35 మంది లబ్ధిదారులకు, అదేవిధంగా పట్టణాల్లో అయితే 50 నుంచి 60 మంది లబ్ధిదారులకు మాత్రమే పంపిణీ జరుగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మూడు నెలల రేషన్ ఇస్తుండడంతో రేషన్ దుకాణాల వద్ద రద్దీ పెరుగుతోంది.



ఇచ్చోడలోని ఓ చౌకధరల దుకాణం వద్ద బారులు తీరిన జనం

సంజయ్‌నగర్‌లో అమ్మ మాట అంగన్‌వాడీ బాట



అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్ శ్యామలా దేవి

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పట్టణంలోని సంజయ్‌నగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రం నెంబర్-1లో పాల్గొని అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన పిల్లలతో సెల్ఫీలు దిగారు. అంతేకాకుండా అంగన్‌వాడీ కేంద్రంలో మొదటిసారిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూలో ఎగ్ బిర్యాని పెట్టడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి ఎగ్ బిర్యానిని ఆమె తిన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో వనజ, సూపర్‌వైజర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ యశోధ, అంగన్‌వాడీ టీచర్, తల్లులు పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న అదనపు డీఎంహెచ్‌వో మనోహర్

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు


● అదనపు డీఎంహెచ్‌వో మనోహర్

నేరడిగొండ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): వైద్య శాఖ అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అడిషనల్ డీఎంహెచ్‌వో మనోహర్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులు గ్రామల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. గర్భిణులు తమ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరుపుకునేలా అవగాహన కలిపించాలన్నారు. ఈ సమావేశంలో హెచ్ఓ ఓవర్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జొన్న పంట అమ్ముకున్నరైతులకు నిధులు విడుదల చేయాలి : టీడీపీ కన్వీనర్

బోథ్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): రబీ సీజన్‌లో రైతులు పండించిన జొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి దాదాపు 45 రోజులు కావొస్తునానా న.. రైతులకు మాత్రం వారి అకౌంట్లో డబ్బులు జమ కాలేదని ప్రభుత్వం జొన్న పంట విక్రయించిన రైతులకు పంటకు సంబంధించిన డబ్బులు జమ చేయాలని టీడీపీ మండల కన్వీనర్ మల్లెపూల శివారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన బోథ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా నిధులు ఇవ్వకపోగా పంట కొనుగోలు చేసిన డబ్బులు వేయకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సాగు చేసే రైతులకు పంట పెట్టుబడులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చందుతో పాటు పలువురు టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సుగుణక్కను సన్మానించిన మంత్రి సీతక్క



సుగుణక్కను సన్మానిస్తున్న మంత్రి సీతక్క

ఉట్నూర్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా నియామకమైన ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణక్కను రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క సన్మానించారు. ఆత్రం సుగుణక్క మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని ప్రజాభవనంలో మర్యాద పూర్వకంగా మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నూతనంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన సుగుణక్కను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను సుగుణక్క శాలువాతో సన్మానించారు.

ప్రభుత్వ పాఠశాలలో సమస్యల తిష్ట



- తలమడుగులో అటకెక్కిన 'మన ఊరు-మన బడి' పనులు
- పత్తాలేని కాంట్రాక్టర్
- అయినా.. పట్టించుకోని అధికారులు

7లో

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

నేరడిగొండ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని పట్‌పడి తండా, చిన్నబుగ్గరాం గ్రామాలలో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బోథ్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆడె వసంత్ రావు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. అనంతరం భూమిపూజ చేశారు. ఇన్‌చార్జి మంత్రి సీతక్క, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ సహకారంతో గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో ఎంపీడీవో రాజ్‌వీర్, మండల్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, ఆడె రాంచందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, కారోబార్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎంపీడీవో రాజ్‌వీర్

ఆదిలాబాద్‌లో భక్తిశ్రద్ధలతో వట సావిత్రి పూజలు

● మర్రి చెట్ల వద్ద ప్రత్యేక పూజలు చేసిన మహిళలు

తలమడుగు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బుధవారం ఘనంగా వట సావిత్రి వ్రతం మర్రి చెట్టుకు పూజలు మహిళలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నేరెళ్ల కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ పూర్ణిమ రోజున మహిళలు భక్తిశ్రద్ధలతో మర్రి చెట్టుకు పూజలు నిర్వహిస్తే తమ కోరికలు సకాలంలో తీరుతాయన్నారు. ప్రతీఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడిపంటలతో సమృద్ధిగా ఉంటాయన్నారు. అనంతరం మహిళలు మర్రిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాగా మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో మర్రిచెట్టు వద్ద పూజలు నిర్వహిస్తుండగా తేనెటీగలు దాడి చేయడంతో మహిళలు పరుగులు తీసీ భయాందోళనకు గురయ్యారు. అనంతరం బస్టాండ్ వద్ద గల మర్రి చెట్టుకు పూజలు నిర్వహించారు. ఇందులో మహిళలు, భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల వ్యాప్తంగా బుధవారం ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని వటసావిత్రి పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ అవరణలో ఉన్న మర్రిచెట్టుకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేశారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఇస్లాంనగర్, నర్సాపూర్ తదితర గ్రామాల్లో మహిళలు ఉపావాస దీక్షలు చేపట్టి మర్రిచెట్టుకు పూజలు నిర్వహించారు.

బోథ్: మండలంలో వట సావిత్రి పౌర్ణమి పురస్కరించుకొని మహిళలు మర్రి చెట్ల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏడాది పౌర్ణమి సందర్భంగా భర్తల క్షేమాన్ని కోరుతూ మహిళలు పూజా కార్యక్రమాలను చేశారు. గ్రామాల సమీపంలోని మర్రి చెట్ల వద్ద మహిళలు భారీ సంఖ్యలో చేరుకొని పూజలు చేపట్టారు.

తాంసి: మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం వట సావిత్రి వ్రతాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతాన్ని మహిళలు ఉదయం నుంచే తమ తమ నివాస గృహాల్లో పూజ నిర్వహించి మంగళ హారతులతో ఆలయాల వద్ద ఉన్న మర్రి వృక్షాల వద్దకు బయలుదేరారు. భక్తి గీతాలను ఆలపిస్తూ మర్రిచెట్టు వద్దకు వెళ్లి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. మర్రి వృక్షాలకు ప్రదక్షిణాలు చేపడుతూ దారాన్ని చుట్టారు. సామూహికంగా హారతి కార్యక్రమాలను నిర్వహించారు. పూజల అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. కొత్తగా పెళ్లిళ్లయిన యువతులు పెద్దవాళ్లకు పాదాభివందనం చేశారు.

అదేవిధంగా, పట్టణంలోని గోపాలకృష్ణ మఠంలోని ఆలయంలో గల మర్రిచెట్టు వద్ద మహిళలు పెద్దసంఖ్యలో పూజలు చేశారు.






తలమడుగు, ఇచ్చోడ, కౌటా(బి), తాంసిలలో మర్రిచెట్టుకు ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళా భక్తులు

సమస్యల్లో సర్కారు బడి!

(5వ పేజీ తరువాయి...)

పేర్కొంటున్నారు. కొన్ని పాఠశాలల్లోనైతే తరగతి గదులు కూడా లేకపోవడంతో చెట్ల నీడలోనే చదువులను కొనసాగించాల్సి ఉంటుంది. అసలే వానాకాలం.. ఆపైగా తరగతి గదులు లేకపోవడంతో ఇబ్బందికరంగా మారనుంది. ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిస్తే పాఠశాలలకు సెలవులు ప్రకటించే పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అలాగే చెట్ల కింద చదువులతో విద్యార్థులు ఏకాగ్రతను కోల్పోవడంతో పాటు ప్రమాదాల బారీన పడే అవకాశం ఉందంటున్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అదనపు గదుల పనులతో అవస్థలు తప్పవంటున్నారు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా కనిపిస్తున్న పనులతో విద్యార్థులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఏజెన్సీలో మరీ అధ్వానం

ఏజెన్సీ మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు అధ్వానంగా మారి కనిపిస్తున్నాయి. దీంతో విద్యార్థులు భయం భయంగానే బడికి వెళ్లే పరిస్థితి ఉంది. ఎందుకంటే ఏళ్ల తరబడి పాఠశాల భవనాలు మరమ్మతులకు నోచుకోక పోవడంతో ప్రమాదకరంగా మారుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీలకు అప్పగించిన సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో అటువైపు కన్నెత్తి చూసేవారే కరువవుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉన్న పంచాయతీ విధులతోనే బిజీబిజీగా కనిపిస్తున్నారు. వేసవి సెలవుల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పాఠశాలల పరిసరాలు అస్తవ్యస్తంగా మారి కనిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఏజెన్సీ గ్రామాలలో విద్యా విధానం గాడి తప్పుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్మించిన పాఠశాల భవనాలు కొన్ని గ్రామాల్లో పశువుల పాకలుగా మారుతున్నాయి. అదేవిధంగా స్థానికులు పాఠశాల భవనాలను పశువులు, గొర్రెలు, మేకలకు ఆశ్రయంగా మారుస్తున్నారు. వర్షాకాలంలో భయం భయంగానే విధులు నిర్వహించాల్సి వస్తుందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

మోదీ పాలన ఓ స్వర్ణయుగం

● బీజేపీ మండల అధ్యక్షుడు బింగి వెంకటేశ్

ఉట్నూర్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలన, ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి అంకిత భావాలకు ఒక స్వర్ణ యుగం అని బీజేపీ మండల అధ్యక్షుడు బింగి వెంకటేశ్ పేర్కొన్నారు. బుధవారం మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఇంటి వద్ద మోదీ 11 ఏళ్ల పాలనపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి అరెల్లి రాజలింగం మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పాలనలలో భారత్ అభివృద్ధి స్వావలంబన వైపు వేగంగా పురోగమిస్తుందని అన్నారు. దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం ద్వారా దేశాన్ని ప్రతిరంగం లోను నెం.1గా మార్చే ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. ఇందులో జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ టేకం హరిప్రసాద్, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి శేషారావు రాథోడ్, మాజీ ఎంపీటీసీ సీపతి లింగాగౌడ్ మండల ఉపాధ్యక్షుడు అర్జునసింగ్, ప్రధానకార్యదర్శి కాల్వ రవి, కార్యదర్శి రాథోడ్ కార్తిక్, ఉప్పుముల దేవిదాస్, సాడిగ రాజేశ్వర్, నాగభూషణం, ఉన్నం జగన్, పులి, శ్రీకాంత్, ఉగ్గే, విజయ్, సత్యనారాయణ, కనక విజయ్, చిత్రం శ్యామ్, రావు, మహేందర్, వైద్య శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

రైతుల ఇబ్బందులను ప్రభుత్వం ఆలోచించాలి : ఎమ్మెల్యే పాయల

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): రైతులు పడుతున్న కష్టాన్ని, ఇబ్బందులను ప్రభుత్వం ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించడం జరిగిందని ఎమ్మెల్యే పాయల్‌శంకర్ అన్నారు.బుధవారం యాపల్ గూడ గ్రామంలో పొలంబాట పనులను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్‌శంకర్ మాట్లాడుతూ రోడ్డు సరిగ్గా లేని కారణంగా వర్షాకాలం పూర్తిగా బురదల్లో చేలల్లోకి వెళ్లాలంటే నెత్తిపై ఎరువులు పెట్టుకొని పోతేగాని చేన్లలోకి వెళ్లి వ్యవసాయం చేసేపరిస్థితి లేదని అన్నారు. రైతులు పండించిన పంటలను నేరుగా తన చేను నుంచి మార్కెట్‌కు తరలించే పరిస్థితి రావాలన్నారు. వర్షాకాలంలో ఒక్కొక్కసారి బురదలో ఎడ్లబండి దిగి ఉండి ఉంటే వెళ్లే పరిస్థితి అన్నారు. ఆ రకమైన బాధ నుంచి విముక్తి కలగాలని పొలం బాటని కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. జిల్లా, రాష్ట్ర రైతుల తరఫున దేశ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, కలెక్టర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు సంతోష్, లింగుపటేల్, బొచ్చన్న, ఉమేష్, నరేష్, అశోక్‌రెడ్డి, తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

నేరడిగొండ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో రాజ్ వీర్ సూచించారు. బుధవారం మండలంలోని వాకిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనితీరును మండలంలో గల పంచాయితీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల దశలను ఏఈ గణేష్ వివరించారు. పంచాయతీ కార్యదర్శులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ రెడవ విడత ఇళ్లు సైతం త్వరలో మంజూరు కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మణ్, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

'డయాలసిస్ బాధితులకు అండగా నిలవాలి'

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): డయాలసిస్ బాధితులకు ప్రతీఒక్కరు అండగా నిలవాలని సామాజిక కార్యకర్త మౌనిష్‌రెడ్డి పేర్కొన్నారు. డయాలసిస్‌తో బాధపడుతు నడవలేని స్థితిలో ఉన్న జైనథ్, లక్ష్మీంపూర్, భీంపూర్‌కు చెందిన దీపాళి, స్రవంతి, గణేష్‌లకు గురువారం తన కార్యాలయంలో వీల్ చైర్లను అందజేశారు. ఈ సందర్భంగా మౌనిష్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో సైతం అండగా ఉంటామన్నారు. ఇందులో మొహమ్మద్, వెంకట్‌రావుపటేల్, లింగారెడ్డి, షేక్‌జహీర్, తఫీఅహ్మద్, సురేందర్ రెడ్డి, ఆశన్న యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, అతర్వ, తదితరులున్నారు.

మొరం తరలిస్తున్న మూడు టిప్పర్ల పట్టివేత

తలమడుగు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కజ్జర్ల గ్రామ శివారు ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రివేళలా కొందరు వ్యక్తులు మొరం అక్రమంగా తవ్వుతున్నారన్న సమాచారం మేరకు ఎస్పీ ఆదేశాల మేరకు రాత్రి సమయంలో ఎస్ఐ, సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు చేయగా.. అక్రమంగా మొరం తరలిస్తున్న మూడు టిప్పర్లు, మొరం తవ్వకానికి వినియోగించిన జేసీబీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాధిక తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా మొరం తరలించినట్లయితే బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇందులో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లల పేర్లు నమోదు

తాంసి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఇటుక బట్టీలలో వలస కుటుంబాల పిల్లల వివరాలను నమోదు చేసుకుంటున్నామని డీసీపీయూ కౌన్సిలర్ అన్నారు. ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాల సర్వే కొనసాగుతుంది. బుధవారం సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని ఇటుక బట్టీలను తనిఖీలు చేపట్టారు. ఇటుక బట్టీలో ఉన్న వలస కుటుంబాల సభ్యుల పేర్లతో పాటు బడీఈడు పిల్లల పేర్లను నమోదు చేశారు. కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ సందీప్‌రెడ్డి, పీవోఎస్ఐసీ ఆర్.వినోద్, తదితరులు ఉన్నారు.

అన్నాచెల్లెలికి విద్యుత్‌షాక్

ఉట్నూర్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండంలోని లింగోజి తండాలో అన్న చెల్లెలు ఇద్దరు కరెంట్‌షాక్‌కు గురై గాయాల పాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. లింగోజి తండాకు చెందిన పృథ్వీరాజ్ తన చెల్లెలు అరుణ ఇంట్లో కూలర్ ఆన్ చేయగా.. షార్ట్ సర్క్యూట్ ద్వారా విద్యుత్ షాక్‌కు గురయ్యింది. దీంతో అరుపులు వేయడంతో పక్క గదిలోనే ఉన్న అన్న పృథ్వీరాజ్ వచ్చి ఒక్కసారిగా చెల్లెను తాకడంతో ఆయనకు కూడా కరెంట్ షాక్ తగిలి ఇద్దరు గాయాల పాలయ్యారు. సమాచారం తెలిసిన మాజీ సర్పంచ్ హరినాయక్ క్షతగాత్రులు ఇద్దరిని ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయాలు కావడంతో ప్రథమ చికిత్సల అనంతరం అన్నాచెళ్లెలను మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించారని, పృథ్వీరాజ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు హరినాయక్ తెలిపారు.

పిప్పల్‌కోటిలో రెవెన్యూ సదస్సు

భీంపూర్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని పిప్పల్‌కోటి, ధన్నోరా గ్రామాలలో బుధవారం రైతు వేదికలో రెవెన్యూ సదస్సులో భీంపూర్ తహసీల్దార్ నలందప్రియ పీఏసీఎస్ డైరెక్టర్ దాసరి రమేష్‌లతో కలిసి పాల్గొన్నారు. వివిధ రకాల అర్జీలు స్వీకరించారు. సీనియర్ అసిస్టెంట్ రోడ్డ నర్సింలు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌లు రామదాసు, విజయ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నేరడిగొండ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని హెచ్ఈవో పవార్ రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం టీకా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఈవో పవార్ రవీందర్ మాట్లాడుతూ సకలంలో చిన్నారులకు టీకాలు అందేలా సబ్ సెంటర్‌లో గల ఎంఎల్‌హెచ్‌పీలు చూడాలన్నారు. ఇందులో హెల్త్ సూపర్ వైజర్ సంతోష్, వైద్య సిబ్బంది ఉన్నారు.

మంత్రి వివేక్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



మంత్రి వివేక్‌తో ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ బోస్లే నారాయణరావ్ పాటిల్

భైంసా, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్‌ను ముథోల్ మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బోస్లే నారాయణరావ్ పాటిల్ మర్యాద పూర్వకంగా కలిసారు. . బుధవారం మాజీ ఎమ్మెల్యే పాటిల్ పలువురు పార్టీ ప్రతినిదులతో కలిసి హైదరాబాద్‌లో మంత్రి వివేక్‌ను కలిసారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని వివేక్ దంపతులను మాజీ ఎమ్మెల్యే పాటిల్ ఘనంగా సన్మానించి అమ్మవారి చిత్ర పటాన్ని జ్ఞాపికగా అందచేశారు. ఈ సందర్భంగా వారిరువురు నియోజక వర్గ తాజా పరిస్థితులపై చర్చించినట్లుగా తెలిసింది. ఇదే క్రమంలో ఇక్కడి ప్రాంతానికి అవసరమైన పలు అభివృద్ధి పనుల విషయం మాజీ ఎమ్మెల్యే పాటిల్ మంత్రి వివేక్‌తో మాట్లాడినట్లుగా తెలిసింది.

ప్రధాని మోదీ చారిత్రాత్మక నిర్ణయాలతో అగ్రగామిగా భారత్



మొక్కలు నాటుతున్న బీజేపీ ప్రతినిధులు

భైంసా, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) ; సంకల్పసిద్దితో బాధ్యతాయుతమైన విధానాల ద్వారా ప్రధానిమోదీ తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలు, చేపడుతున్న సంస్కరణల మూలంగా భారతదేశం అన్ని రంగాల్లోనూ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని బీజేపీ భైంసా మండల అధ్యక్షురాలు సిరం సుష్మారెడ్డి, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, బీజేవైఎం డివిజన్ ప్రతినిధి గంగా ప్రసాద్‌లు పేర్కొన్నారు. బుధవారం భైంసా మండలంలోని మాటేగాం గ్రామంలో గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ తీసుకుంటున్న చారిత్రత్మాక నిర్ణయాలతో ప్రపంచం నివ్వెరపోయేలా భారత్ ప్రగతిబాటలో దూసుకపోతోందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతియే ధ్యేయంగా ప్రధాని మోదీ సర్కార్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు సత్ఫలితాలనిస్తుయన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశ సైన్యం పాకిస్థాన్‌ను మట్టి కరిపించి కాళ్ల బేరానికి తీసుకవచ్చిందన్నారు. ఒకే చట్టం నినాదంతో 370 ఆర్టికల్ రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో సాధించిన విజయాలు, చేపట్టిన సంస్కరణలు, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటనలు చేపట్టి ప్రధాని మోదీ పనితీరును ఇంటింటా వివరించాలని సూచించారు. కార్యకర్తలంతా కార్యోన్ముఖులై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయభేరి కోసం సన్నద్ధమవ్వాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో పలు ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాల్లో బీజేపీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకుడు అశోక్ భండారి, పార్టీ ప్రతినిధులు సాయినాథ్, ఆకాష్, నాగన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో ఏఐ, డాటా సైన్స్ శిక్షణ ప్రారంభం

ట్రిపుల్ ఐటీ, స్వీన్ ఫీ సొల్యూషన్స్ మధ్య ఒప్పందం



స్వీన్‌ఫి సొల్యుషన్స్ సంస్థతో ఒప్పందం చేసుకుంటున్న ఆర్జీయూకేటీ అధికారులు

బాసర, జూన్11 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఆర్జీయూకేటీ బాసర ఒక కీలక ముందడుగు వేసింది. రాజీవ్‌గాంధీ యూనివర్సిటి ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్జీయూకేటి) బాసర, స్వీన్‌పీ సొల్యుషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల మధ్య బుధవారం ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయు) కుదిరింది. ఈ ఎంఓయు ఒప్పందాన్ని ఆర్జీయూకేటి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ సమక్షంలో ఓయస్డీ మురళి దర్శన్, స్వీన్‌ఫి శిక్షణ బృందంలోని సీఈఓ శ్రీమతి రాణి గుంటికడి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం గ్రామీణ యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది. వీరిని ఐటి పరిశ్రమ అభివృద్ధి చెందుతున్న అవసరాలకు తగినట్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయనున్నామని తెలిపారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఆర్జీయూకేటి బాసర చివరి సంవత్సరం 100 మంది విద్యార్థులకు డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), మేషిన్ లెర్నింగ్(ఎంఎల్) అంశాలపై మూడు నెలల ఇంటెన్సివ్ శిక్షణ కార్యక్రమం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యా, పరిశ్రమల మధ్య లోటును పూడ్చేందుకు, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఏఐ, ఎంఎల్ రంగాలలో ప్లేస్‌మెంట్ అవకాశాలను పెంపొందించేందుకు ఉద్దేశించబడింది. డేటా అనలిటిక్స్ ఏఐ శిక్షణలో నిపునులుగా పేరుగాంచిన స్వీన్‌ఫి సొల్యుషన్స్ గత మూడేళ్లలో 2500 మందికి పైగా విద్యార్థులకు డేటా సైన్స్ రంగంలో ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్‌లు డా విఠల్, డా. చంద్రశేఖర్, డా. మహేశ్, డా. ఎన్ విజయ్‌కుమార్, కంపెనీ ప్రతినిధులు సుమశ్రీ వల్లపు, రాకేశ్ గంజి, మహేశ్ సద్దాలా పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో చెత్త సేకరణ చేయలేము

● పంచాయతీ కార్యదర్శులు



భైంసా రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో సుధాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 18 నెలల నుంచి ప్రభుత్వ నిధులు విడుదల కాకపోవడంతో గ్రామాలలో తడి, పొడి చెత్త ట్రాక్టర్ ద్వారా సేకరణ చేయలేమని, గ్రామ పంచాయతీలలో మా సొంత ఖర్చులతో ఏ పనులు చేయలేమని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల తాళాలు ఎంపీడీవోకు అప్పగింత

కుంటాల, జూన్, 11 : (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ సెక్రటరీల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ల తాళాలను ఎంపీడీవో లింబాద్రికి అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు మూకుమ్మడిగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని ట్రాక్టర్ల మెంటనెన్స్ తమతో కాదని ఎంపీడీవోకు అందజేసినట్లు వారు తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

కుంటాల, జూన్, 11 : (ఆంధ్రజ్యోతి) : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని డీపీవో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం కుంటాలలో ఆగ్రోస్ ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. దుకాణంలో విత్తనాలను,మందులను ఆయన పరిశీలించారు. విత్తనాలు విక్రయించిన సమయంలో రైతులకు సక్రమమైన రశీదును అందజేయాలని , రైతులు కూడా కొనుగోలు చేసే సమయంలో ఓరిజినల్ రశీదులు పొందాలని సూచించారు.

ముథోల్ నియోజకవర్గానికి మూడు విద్యుత్తు సబ్‌స్టేషన్ల మంజూరు

● ముథోల్ ఎమ్మెల్యే రాంరావ్ పాటిల్

భైంసా, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గానికి కొత్తగా మూడు విద్యుత్తు సబ్ స్టేషన్లు మంజూరైనట్లుగా ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ పేర్కొన్నారు. బుధవారం సంబంధిత విషయాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని రైతాంగానికి, ప్రజానీకానికి విద్యుత్తు సమస్య తలెత్తకుండా ఉండాలన్న లక్ష్యం మేరకు సబ్ స్టేషన్ల మంజూరీ జరిగిందన్నారు. నియోజకవర్గంలోని తానూర్ మండలం కోలూర్, భైంసా మండలం మహగాం, కుభీర్ మండలం పల్సి గ్రామాలకు కొత్త సబ్ స్టేషన్లు మంజూరైనట్లుగా తెలిపారు. తానూర్ మండలం కోలూర్ సబ్ స్టేషన్‌కు రూ. 2.40కోట్లు, భైంసా మండలం మహగాం సబ్ స్టేషన్‌కు రూ. 2.40కోట్లు, కుభీర్ మండలం పల్సి సబ్ స్టేషన్‌కు రూ. 2.38 కోట్లు నిధులు వచ్చాయన్నారు. ప్రభుత్వానికి పలుమార్లు సమస్యను విన్నవించడంతో నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. రైతుల ఎన్నో ఏళ్ల సమస్య విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు అయ్యాయన్నారు. ఇక నుంచి ఎలాంటి విద్యుత్తు సమస్యలు ఉండవని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కోలూర్ గ్రామస్థులు

తానూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కోలూర్ గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించినందుకు గాను ఎమ్మెల్యే రామరావుపాటిల్‌కు గ్రామస్తులు, బీజేపీ మండల అధ్యక్షులు పుండ్ర లక్ష్మణ్‌రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి గాను రూ. 2కోట్ల 42లక్షల 72వేలను ఎమ్మెల్యే మంజూరు చేయించడం జరిగిందని, ఈ సబ్‌స్టేషన్ పరిధిలో కోలూర్ సహా 9 గ్రామాల రైతాంగం లాభ్ధి అవకాశం ఉందని తెలియజేశారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

కుంటాల, జూన్, 11 : (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలం దృష్ట్యా విద్యార్థినుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కమల్‌సింగ్ అన్నారు. బుధవారం ఆయన కుంటాల ఆదర్శ పాఠశాల వసతిగృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వసతి గృహం చుట్టూ చెత్తా చెదారం ఉండడంతో పరిసరాలను శుభ్ర పరిచి విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈయన వెంట ఆర్ఐ తదితరులు ఉన్నారు.

భూ భారతి సదస్సును తనిఖీ చేసిన ఆర్డీవో రత్నకల్యాణి



టెంబుర్ని గ్రామంలో నిర్వహించిన భూ భారతి సదస్సులో ఆర్డీవో

నర్సాపూర్(జి), జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : నర్సాపూర్ మండలంలోని టెంబుర్ని, గొల్లమాడ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు మొత్తం 46 దరఖాస్తులను స్వీకరించారు. టెంబుర్ని గ్రామంలో 10 దరఖాస్తులు అందగా, గొల్లమాడ గ్రామంలో 36 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. భూ భారతిసదస్సు గురువారం డొంగుర్‌గాం, అర్లి(కే) గ్రామాల్లో జరుగుతుందని పేర్కొన్నారు. కాగా టెంబుర్ని గ్రామంలో జరుగుతున్న భూ భారతి సదస్సు ఆర్డీవో రత్నకల్యాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ వాహిద్ ఉద్దీన్, సీనియర్ అసిస్టెంట్‌లు, గిర్ధావర్లు నవత జ్యోతి, పుష్పలత, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. భూ భారతి సదస్సు ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

మాదాపూర్‌లో..

సోన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా సోన్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో బుధవారం రెవెన్యూ అధికారులు రైతుల నుంచి దరఖాస్తు తీసుకున్నారు. ఈ సందర్భంగా సోన్ తహసీల్దార్ మల్లేష్ రెడ్డి మాట్లాడుతూ... భూ భారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జ్ఞానేశ్వర్, ఏఈవో అశోక్, రెవెన్యూ సిబ్బంది, మాజీ సర్పంచ్ నరసింహరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

దరఖాస్తుల వెల్లువ

ముథోల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 3వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో రైతులు తమ సమస్యలను పరిష్కారం కొరకు దరఖాస్తులను అందజేస్తున్నారు. ఏళ్ల తరబడి తమ భూ సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్న రైతులు ఈ భూ భారతి రెవన్యూ సదస్సులోనైనా పరిష్కారం అవుతాయన్న నమ్మకంతో తమ దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందజేస్తున్నారు. అయితే బుధవారం మండలంలోని చించాల, గన్నోర గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరిగాయి. చించాల గ్రామంలో 26 దరఖాస్తులు రాగా గన్నోర గ్రామంలో 80 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కే.శ్రీలత, నాయబ్ తహసీల్దార్ తెలంగ్‌రావు, ఆర్ఐ నారాయణ పటేల్, సరస్వతి, వీఆర్ఏలు, రికార్డ్ అసిస్టెంట్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అమ్మ ఒడి అంగన్‌వాడీ బడి బాట

ముథోల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ ఒడి అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. 17వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రైవేట్ స్కూల్ వద్దు అంగన్‌వాడీ కేంద్రాలే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని గృహ సందర్శన చేస్తూ పోషకులకు వివరిస్తున్నారు. రెండవ రోజైన బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ ఏర్పాటు చేశారు. సీడీపీవో సరోజిని, అంగన్‌వాడీ టీచర్లు అనీల, శ్రీదేవి, అమృత, సంగీత, చిన్ను బాయి, అఖిల, సూపర్‌వైజర్‌లు,


తలమడుగు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అసంపూర్తిగా ఉన్న అదనపు గదుల నిర్మాణం


వర్షపు నీరు చేరి మినీ చెరువును తలపిస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలలో సమస్యల తిష్ఠ

● తలమడుగులో అటకెక్కిన 'మన ఊరు - మన బడి' పనులు ● పత్తాలేని కాంట్రాక్టర్
● పట్టించుకోని అధికారులు ● నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

తలమడుగు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరికి ఉన్నత విద్యను అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నప్పటికీ కొంతమంది అధికారులు నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యంతో ప్రభుత్వ పాఠశాలలో కొన్ని సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గతంలో విద్యార్థులకు సరిపడా అదనపు గదుల కోసం మన ఊరు - మన బడి ద్వారా అదనపు గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యంతో పనులు నాలుగేళ్లుగా నత్త నడకన సాగుతు న్నాయి. మండలంలో 55 పాఠశాలలు ఉన్నాయి. దాదాపు ఇందులో 3085 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో దాదాపు 40 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి సరిపడా గదులు లేకపోవడంతో గత నాలుగు సంవత్సరాల మన ఊరు మన బడి ప్రణాళిక ద్వారా దాదాపు 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. కానీ నాలుగేళ్లుగా నత్త నడకన సాగుతున్నాయి. అదనపు గదుల నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఆరు బయట చెట్ల కింద కూర్చుని విద్యను అభ్యసించే వలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అదనపు గదుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, గతంలో గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా ఇప్పటి వరకు పనులు పూర్తికాలేదు. అదేవిధంగా పాఠశాలలో వర్షం వస్తే మినీ చెరువును తలపించేలా నిరంతరం పాఠశాలలోనే నిల్వ ఉంటుంది. అంతేకాకుండా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు భోజనశాల లేకపోవడంతో చెట్ల కింద ఇతర ప్రాంతాల్లో కూర్చొని భోజనాలు చేస్తున్నారు. మండల కేంద్రంలోని పాఠశాల పరిస్థితి ఏ విధంగా ఉంటే మామూలు గిరిజన గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఇకనైనా ఉన్నతాధికారుల దృష్టి సారించి మండలంలోని ఆయా గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అదనపు గదుల నిర్మాణం ఇతర సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు.


కొల్హారి గ్రామం వద్ద ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని వెళ్తున్న వాహనదారులు


బురదమయంగా మారిన రహదారి

బురదమయంగా అంతర్రాష్ట్ర రహదారి

● తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
● ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

ఇచ్చోడ, బజార్‌హత్నూర్ 11 (ఆంధ్రజ్యోతి) : బజార్‌హత్నూర్ సోనాల మండలాలను కలిపే అంతర్రాష్ట్ర రోడ్డు కొల్హారి వద్ద బంకమట్టితో అధ్వానంగా తయారైంది. ఇటీవలకు రిసిన వర్షాలతో అంతర్రాష్ట్ర రహదారి బురదమయంగా మారింది. గతంలో ఈ రోడ్డును రెండు వరుసల రహదారిగా విస్తరించినప్పటికీ బజార్‌హత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామం వద్ద వంతెన నిర్మించలేదు. ఇటీవల ఇక్కడ వంతెన నిర్మించారు. వంతెన నిర్మాణం పూర్తవ్వగానే వంతెనకు ఇరువైపులా నాసిరకం మట్టి వేయడంతో ప్రయాణానికి ప్రమాదకరంగా మారింది. వంతెన నుంచి గ్రామం వరకు దారి మొత్తం బురదమయమై వాహనాలు గ్రామ్యానికి చేరుకోలేక ఇరుక్కుపోతున్నాయి. ఆ బంకమట్టి బురదగుండా వెళ్లే వాహనాలు ఒకవైపునకు వెళ్లి రోడ్డు దిగిపోయి గొతుల్లోకి వెలుతున్నాయి. ద్విచక్ర వాహన దారులు, పాదచారులు ఆ రహదారి గుండా వెళ్తూ బురదలో జారిపడి గాయాలపాల వుతున్నారు. గతంలో లొలెవల్ వంతెన ఉన్నప్పుడు ఇంతటి కష్టం లేదని.. ఎత్తైన వంతెన నిర్మించిన వాహనదారులకు నరకమే కనిపిస్తుందని వాహనదారులు వారి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. తక్షణమే ఆ ప్రాంతంలో నాణ్యమైన మొరం వేసి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.


బురదమట్టిలో ప్రమాదకరంగా దిగిపోయిన ఆటో

ఉత్తమ విద్యా బోధనలో మేటి.. శాంతినికేతన్

నిర్మల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : గత మూడు దశాబ్దాలకు పైగా ఉత్తమ విద్యాబోధన చేస్తూ శాంతినికేతన్ హైస్కూల్ మేటిగా నిలుస్తోంది. నిర్మల్ పట్టణంలోని బ్రహ్మపురిలో 1992లో ఏర్పాటైన శాంతి నికేతన్ ప్రతీయేటా ఉత్తమ ఫలితాలను సాధి స్తూ విద్యార్థుల తల్లి దండ్రుల మన్ననలు పొందు తోంది. అంద రికీ అందుబాటులో ఉండే విధంగా ఫీజులను తీసుకుంటూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తోంది. హైస్కూల్ స్థాయి నుంచే ఐఐటీ, నీట్ జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులకు చక్కని ఫౌండేషన్ అందిస్తోంది. కరస్పాండెంట్ ఎస్. భగవతి పద్మనాభ గౌడ్ నిరంతర పర్య వేక్షణలో అత్యుత్తమ విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాలగా శాంతినికేతన్ నిలు స్తోంది. అన్నివర్గాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉండే ఫీజులు తీసుకుంటూ అత్యుత్తమ విద్యను అందిస్తోంది.



విద్యారంగంలో 'విజయ' ప్రభంజనం

నిర్మల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో నిర్మల్ జిల్లాలో విజయ హై స్కూల్ ప్రభంజనం సృష్టిస్తోంది. 1996లో నిర్మల్ పట్టణంలోని మంజులా పూర్‌లో స్థాపించిన విజయ హైస్కూల్ మూడు దశాబ్దాలుగా విద్యాగంధాలను పంచుతోంది. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ప్రతి యేటా 100 శాతం ఫలితాలు సాధిస్తూ జిల్లాలో అగ్రగామిగా నిలుస్తోంది. నిర్మల్ మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి నేతృత్వంలో అంబారాణి మల్లేష్, అయ్యన్నగారి భూమయ్య, మంచిర్యాల నాగ భూషణం, ఆడెపు సు ధాకర్, విజయలక్ష్మి, ప్రతాపరెడ్డి, మురళీధర్ రెడ్డి పర్య వేక్షణలో విజయ హైస్కూల్‌లో అత్యుత్తమ విద్యాబోధన కొనసాగుతోంది. స్మార్ట్ క్లాస్‌లను నిర్వహించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో హైస్కూల్ స్థాయిలోనే ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఫౌండేషన్ కోర్సును అందిస్తున్నారు.

ఆదర్శనీయ బోధనకు చిరునామా.. రవి హైస్కూల్


రవి హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థినుల వద్ద వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఈవో

నిర్మల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కేవలం ధనార్జనే లక్ష్యంగా నేటి రోజుల్లో కొన్ని విద్యా సంస్థలు ముందుకు పోతున్న వేళ విద్యార్థుల్లో చదువుతో పాటు సామాజిక స్పృహ, సాంస్కృతిక స్పృహ కల్పిస్తూ తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది విమర్శకులతో సైతం ప్రశంసలందుకుంటూ ఆదర్శనీయ బోధనకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది జిల్లా కేంద్రంలోని రవి హైస్కూల్. విద్యారంగంలో 40 ఏళ్లుగా సేవలందిస్తున్న అపార అనుభవజ్ఞులను ఉపాధ్యాయులుగా ఎంచుకొని కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాణిల పర్యవేక్షణలో విద్యాబోధనను సాగిస్తున్నారు. విద్యార్థులను వారి తల్లిదండ్రుల కోరిక మేరకు ఆయా రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు రవి హైస్కూల్ చేస్తున్న కృషి ఆదర్శ నీయంగా నిలుస్తోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులలో సాంకేతికత పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. సామాజిక అంశాలపై విద్యార్థులలో అవగాహన పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటనలను ఏర్పాటు చేస్తూ వ్యవసాయ క్షేత్రాలను, కుల వృత్తుల నిర్వహణ కేంద్రాలను, పోలీస్ స్టేషన్, బ్యాంక్ లాంటి అనేక వ్యవస్థలపై విద్యార్థులకు నేరుగా అవగాహన కల్పి స్తున్నారు. నేటి పోటీ ప్రపంచంలో తీవ్ర ఒత్తిళ్లకు లోనవుతున్న విద్యార్థుల్లో ఒత్తిడిని తొలగించేందుకు మా నసిక ఉల్లాసం కలిగించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. నాట్యం, సంగీతం, వ్యాసరచన లాంటి పోటీ పరీక్షలను నిర్వహించడమే కాకుండా మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో చదువుతాలూకు ఒత్తిడి కనిపించ కుండా జాగ్రత్తలు పడుతున్నారు.





భైంసా డివిజన్‌లో విస్తారంగా వర్షాలు

● ఊపందుకున్న వర్షాకాలపు సీజన్ సాగు పనులు


భైంసా శివారులో విత్తనాలు విత్తడానికి భూమిని సిద్ధం చేస్తున్న అన్నదాత


పత్తి విత్తనాలు విత్తుతున్న వ్యవసాయ కూలీలు

భైంసా, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మృగశిర కార్తె మొదలుతోనే భైంసా డివిజన్ వ్యాప్తంగా వర్షాలు జోరందుకున్నాయి. మూడు రోజులుగా ఇక్కడి ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురిసాయి. దీంతో డివిజన్ పరిధిలోని రైతాంగం వానకాలపు సాగు పనులను వేగవంతం చేశారు. పలు ప్రాంతాల్లోని రైతులు మూడు రోజులుగా కురిసిన విస్తారమైన వర్షాలతో సాగుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిన నేపథ్యంలో విత్తనాలు విత్తే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. బుధవారం డివిజన్ పరిధిలోని కుభీర్ మండలంలో 23.2 మి.మీటర్లు, కుంటాల మండల పరిధిలో 29.2 మి.మీటర్లు, లోకేశ్వరం మండల పరిధిలో 12.2 మి.మీటర్లు, భైంసా మండల పరిధిలో 25.4 మి.మీటర్లు, బాసర మండల పరిధిలో 22.2 మి.మీటర్లు, ముథోల్ మండల పరిధిలో 20 మి.మీటర్లు,తానూర్ మండల పరిధిలో 21.6 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.





కాడెద్దు కరువు.. రైతన్నకు సాగు బరువు!


పత్తి పంట వేసేందుకు ఎడ్లతో భూమిని సిద్ధం చేస్తున్న రైతు


బోథ్ రైతుల చేలలో విత్తనాలు నాటుతున్న మహారాష్ట్ర కూలీలు

బోథ్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఏడాదికి ఏడాది రైతులకు పశు పోషణ భారం అవుతుండడంతో రైతులు తమ వద్ద ఉన్న ఎద్దులను విక్రయించుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్ సీజన్ పంట వేసే సమయంలో రైతులకు విత్తనాలు వేసే సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు ఎడ్లు ఉన్న రైతు కూలీలకు డిమాండ్ పెరగడంతో ఆర్థిక భారం తప్పడం లేదని అంటున్నారు.

● వర్షాలు కురవడంతో భారం

వర్షాలు కురవడం వల్ల రైతుల చేళ్లలోకి ట్రాక్టర్లు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితులలో విత్తనాలు నాటేందుకు రైతులు ఎడ్లను వినియోగించు కోవాల్సి వస్తుంది. అయితే ఎడ్లు ఉన్న రైతులు తక్కువగా ఉండడంతో వారికి డిమాండ్ పెరిగింది. గత ఏడాది అరకతో పాటు కూలిగా వచ్చే రైతు 1500 రూపాయలు కిరాయిగా తీసుకుంటే ఈ ఏడాది 2,500 రూపాయలు ధర పలుకుతుంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ఆర్థిక భారం మోయాల్సి వస్తుందని వాపోతున్నారు. వ్యవసాయ పనులన్నీ ట్రాక్టర్ల ద్వారా పూర్తిచేసిన విత్తనాలు వేసే సమయంలో మాత్రం ఎడ్ల అవసరం ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు.

● కూలీలకు పెరిగిన డిమాండ్.

ఈ ప్రాంతంలో కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో రైతులు మహారాష్ట్ర కూలీలపైనే ఆధారపడి పంటల సాగు చేయాల్సి వస్తుంది. ఇక్కడ కూలీల కొరత ఉండడంతో మహారాష్ట్ర నుండి వచ్చిన కూలీలు డిమాండ్ చేసినంత కూలి ఇచ్చి విత్తనాలను నాటిస్తున్నారు. రైతులంతా ఒకేసారి విత్తనాలు వేస్తుండడంతో రైతుల జేబులకు చిల్లులు పడుతున్నాయని వాపోతున్నారు. ఏడాదికేడాది పంట పెట్టుబడులు పెరగడంతో ఆర్థిక భారం పెరిగిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.

● ఆధునిక పరికరాలు అవసరం

విత్తనాలు నాటే సమయంలో ఆధునిక పద్ధతులలో యంత్రాలను వినియోగించి విత్తనాలను విత్తాల్సిన అవసరం ఉంది. రైతులకు ప్రభుత్వం సబ్సిడీ పైన విత్తనం విద్దే యంత్రాలను అందించినట్లయితే ఆర్థిక భారం తగ్గే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. పరిస్థితి ఇదే విధంగా ఉంటే భవిష్యత్తులో కూలీల కొరతతో పంటల సాగు తగ్గే ఆస్కారం ఉందని అంటున్నారు.



మోగనున్న బడిగంట!



ముథోల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నిన్నటి వరకు విద్యార్థులు వేసవి సెలవుల్లో పుస్తకాలకు టాటా చెప్పి ఆటలను స్వాగతించారు. వేసవి సెలవులు నేటితో ముగియడంతో వేసవి సెలవుల్లో బడిగంట మూగబోయింది. నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బడిగంట మోగనుంది. పిల్లలు సైతం బడిబాట పట్టనున్నారు. వేసవి సెలవుల్లో ఉల్లాసంగా గడిపిన విద్యార్థులు చదువుల తల్లి ఒడిలోకి వస్తున్నారు. ఇందుకోసం నిర్మల్ జిల్లాలోని విద్యాసంస్థలు సిద్ధమయ్యాయి. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు గురువారం ప్రారంభం అవుతున్నాయి. బడిబాట కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో 1,112 మంది కొత్త విద్యార్థులు చేరినట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రవేశపెట్టడం, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్న విషయం విదితమే. సర్కార్ బడులకు ఆదరణ పెరుగుతోంది. మధ్యాహ్న భోజనం, దుస్తులు, పుస్తకాలు అందజేస్తుండడంతో తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకొస్తున్నారు.



పాఠశాలలకు చేరిన పుస్తకాలు

అన్ని పాఠశాలలకు చేరిన పుస్తకాలు

జిల్లాలో విద్యాసంస్థలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని 836 పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు చేరినట్లు జిల్లా విద్యాధికారి రామారావు తెలిపారు. జిల్లాలో డీఈవో పరిధిలో 757 స్కూళ్లు, మిగతా పరిధిలో 79 స్కూళ్లు మొత్తం జిల్లాలో 836 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 533 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు 84, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 118లు అలాగే 18 కస్తూరిబా గాంధీ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, సోషల్ రెసిడెన్స్ స్కూళ్లు, సోషల్ వెల్ఫేర్ గిరిజన పాఠశాలలు, మైనార్టీ రెసిడెన్షియల్ తదితర పాఠశా లలున్నాయి. మొత్తం పాఠశాలల్లో వేసవి సెలవు ల్లోనే పుస్తకాలు సంబంధిత పాఠశాలలకు చేర వేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో విద్యా ర్థులు 62,042 విద్యార్థులకు గాను బాలురు 27, 953, బాలికలు 34,094 విద్యార్థులున్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నాటికి 1,112 మంది విద్యార్థులను అడ్మిషన్లు చేసినట్లు డీఈవో పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. అయితే జిల్లాలో మొత్తం 3,25,110 పాఠ్య పుస్తకాలు మొదటి విడతలో వచ్చాయి.

- నేటి నుంచి పాఠశాలల పునఃప్రారంభం
- జిలాలో మొత్తం విద్యార్థులు 62,047
- ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చిన పుస్తకాలు 3,25,110
- స్టూడెంట్స్‌కు దుస్తులు పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం

సమ దుస్తులు రెడీ

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం 40,679 విద్యార్థులకు సమదుస్తులు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు విద్యా శాఖ అధికారులు తెలుపుతున్నారు. వేసవి సెలవు ల్లోనే సమ దస్తులను కుట్టించి పాఠశాల పునః ప్రారంభంలోనే అందించేందుకు పక్కా ప్రణాళిక తయారు చేసినట్లు పేర్కొంటున్నారు. సంబంధిత దుస్తులు సైతం కుట్టించి పంపిణీకి సిద్ధం ఉన్నట్లు పేర్కొన్నారు. దీతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు మెనూ ప్రకారం సర్వం సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠ శాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం బడిబాట ప్రారంభించిందని ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో ఇంటింటా వెళ్లి పోషకులను కలిశారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, నాణ్యమైన విద్యాబోధనతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధనలు కొనసాగుతాయని వివరించారు.

అన్ని పాఠశాలలకు పుస్తకాలు అందజేశాం

● రామారావు (జిల్లా విద్యాధికారి)

నేటి నుండి పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి బడికి స్వాగతం పలుకుతున్నాం. ప్రతి పాఠశాలలో పాఠ్య పుస్తకాలను, సమదుస్తులను ముందే పాఠ శాలలకు చేరవేశాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాం. బడి బాట కార్యక్రమం విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తూ విద్యాప్రమాణాలు మెరుగుపరచడమే మా లక్ష్యంగా ముందుకెళ్తున్నాం.

గిరి క్షేత్రంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి

నిర్మల్ రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీగిరి క్షేత్రంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి పూజలు నిర్వహించినట్లు గురుమాత రాజ రాజేశ్వరిదేవి అర్చారి రాజవ్వ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏరువాక పౌర్ణమి, వటసావిత్రి వ్రతం గురించి భక్తులకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరనారాయణస్వామి, సముద్రపల్లి కిషన్, శనిగారపు చిన్నయ్య, నగేష్, దినేష్, గణేష్, భక్తులు పాల్గొన్నారు.

ముథోల్‌లో ఘనంగా వట సావిత్రి పౌర్ణమి



ఎడ్‌బిడ్‌లో భక్తిశ్రద్ధలతో మర్రిచెట్టుకు పూజలు చేస్తున్న మహిళలు

ముథోల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఎడ్‌బిడ్, కారేగాం, చించాల, ఆష్టా, తదితర గ్రామాల్లో బుధవారం ఘనంగా వట సావిత్రి పౌర్ణమిని జరుపుకున్నారు. మహిళలు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్ష బూని మర్రి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఇలా చేయడం వలన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉంటారని నమ్మకం. ఇదిలా ఉండగా.. కొందరు వటసావిత్రి పౌర్ణమి వేడుకలను మంగళవారం మరికొందరు బుధవారం నిర్వహించారు.

మంత్రి వివేక్‌ను కలిసిన మాజీ మంత్రి ఐకే రెడ్డి



మంత్రి వివేక్ వెంకటస్వామితో మాజీ మంత్రి అల్లోల

నిర్మల్ రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వివేక్ వెంకటస్వామి హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో బుధవారం మర్యాదపూర్వకంగా మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు రాష్ట్ర రాజకీయాల పరిణామాలపై సానుకూల చర్చలు జరిపినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పరస్పర సహకారంతో పని చేయాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

.. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

మంత్రి వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్‌లో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు బుధవారం కలిశారు. ఏఎంసీ చైర్మన్ సోమభీమ్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డైరెక్టర్ నిమ్మ సాయన్న, కాల్వ ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దాసరి శ్రీహరి, మాజీ ఎంపీటీసీలు పడాల శ్రీను, లింగన్న, తదితరులు ఆయనతో ఉన్నారు.

పాఠశాల పరిశుభ్రతపై శిక్షణ

దిలావర్‌పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులకు, పాఠశాల్లో పని చేసే పారిశుధ్య కార్మికులకు పారిశుద్ధ్య నిర్వహణపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు పాఠశాలలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మండల విద్యాధికారి కే.శంకర్ అన్నారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సదానంద్, ఆర్‌పీలు కిషోర్, మోహన్ రెడ్డి, ఉపద్యాయులు, సీఆర్‌పీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

కడెం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండుకూర్ గ్రామ పరిధిలో నూతనంగా నిర్మాణం కానున్న ఇందిరమ్మ ఇళ్లకు ఏఈ వంశీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డిలు లబ్ధిదారులతో కలిసి ఇళ్ల నమూనా మార్కింగ్ చేసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు ఇళ్ల కోసం ఎదురు చూసినా ఊరికి కనీసం ఒక ఇల్లు కూడా రాలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరానికే ప్రతి గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్లు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసెక్రటరీ అరుణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగన్న, సత్యంచారి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ

దిలావర్‌పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజనం వండే సమయంలో, వడ్డించే సమయంలో పాటించ వలసిన జాగ్రత్తలు, పరిశుభ్రతపై కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సదానందం శిక్షణ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సీసీవోలు, సీఆర్‌పీలు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



పాఠశాలలో రికార్డులను తనిఖీ చేస్తున్న డీపీవో శ్రీనివాస్


కుంటాల, జూన్, 11 : (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కల్లూర్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజనం అందించే తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈయన వెంట ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం, పంచాయతీ సెక్రటరీ, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ఖానాపూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న వేళ రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వరయంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నందిరామయ్య మాట్లాడుతూ.. ఖరీఫ్‌కు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ పరికరాలపై వడ్డీ లేని రుణాలను అందజేయాలన్నారు. ఇదివరకు ఉన్న వ్యవసాయ రుణాలన్నింటినీ వెంటనే మాఫీ చేయాలన్నారు. రానున్న సీజన్‌కు గాను రైతు భరోసాను కౌలు రైతులకు, పోడు రైతులకు సైతం అందజేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సన్నరకం ధాన్యం బోనస్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. రాష్ట్రంలో పోడు భూములను సాగు చేస్తున్న రైతులందరికీ పట్టాలను మంజూరు చేయాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని నంది రామయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయూకేఎస్ నాయకులు జక్కుల రాజన్న, అడ్డగట్ల శంకర్, ఎం. శంకర్, ఆత్రం భీమ్ రావు, భీమన్న, రాజు, మల్లేష్, తదితరులున్నారు.

స్వయం సహాయక సంఘాలకు ఎన్జీవోల చేయూత

● గుండంపల్లిలో వస్తు అమ్మకాల దుకాణం ప్రారంభం



దిలావర్‌పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : ఇంట్రప్రెనేర్షిప్ డెవలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఈడీఐఐ), యాక్సెంచర్ అనే స్వచ్ఛంద సంస్థలు స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక స్వాలంబనకు చేయూతనిస్తూ ప్రోత్సహిస్తున్నాయి. ఈడీఐఐ, యాక్సెంచర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గుండంపల్లిలో బుధవారం వస్తు అమ్మకాల దుకాణాన్ని ఎంపీవో గోవర్ధన్ ప్రారంభించారు. సబ్బులు, సర్ఫ్, ఫినాయిల్, డిష్ వాష్ లిక్విడ్, వాషింగ్ మిషన్ లిక్విడ్‌ల తయారీపై శిక్షణ తీసుకున్న స్వయం సహాయక సంఘాల మహిళలకు కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేసి ఆయా వస్తువులు తయారు చేయడానికి కావలసిన యంత్ర పరికరాలను, అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేశారు. తయారు చేసిన వస్తువులను విక్రయించి మహిళలు ఉపాధి పొందేందుకు గుండంపల్లిలో దుకాణం ప్రారంభించారు. కార్యక్రమంలో గుండంపల్లి పంచాయతీ కార్యదర్శి స్వాతి, అసిస్టెంట్ బ్లాక్ పోస్ట్ మేనేజర్ భాగ్యలక్ష్మి, పంచాయతీ సహాయకుడు కే.రాజారెడ్డి గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వం అన్ని రంగాలలో విజయం సాధించింది

● బీజేపీ రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్

సారంగాపూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : దేశంలో మోదీ ప్రభుత్వం అన్ని రంగాలలో విజయం సాధించిందని బీజేపీ రాష్ట్ర నాయకులు రావు రాంనాథ్ అన్నారు. బుధవారం మండలంలోని జామ్‌లో బీజేపీ పార్టీ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం పార్టీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ హాజరై మాట్లాడారు. నరేంద్రమోడి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో దేశం ప్రజలకు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గ్రామగ్రామాన ప్రజలకు నాయకులు కార్యకర్తలు వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని ఉధృతం చేయాలని అన్నారు. దేశ రక్షణ సమర్థ నాయకత్వం సుస్థిర పాలన విదేశాంగ విధానం ఆర్థిక స్వలంభవనతో పాటు అన్ని రంగాలలో పార్టీ సాధించలేని అభివృద్ధి కేవలం 11 సంవత్సరాలలోనే మోదీ ప్రభుత్వం రూ.కోట్లను ఖర్చు చేసి గ్రామాలను నగరాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు దేశానికి సురక్షితమైనటువంటి రక్షణ కల్పించడం జరిగిందన్నారు. 25 సంవత్సరాల వరకు దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని జోష్యం చెప్పారు. రాబోయే స్థానిక సంస్థలా ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాథోడ్ నారాయణ, ఉపాధ్యక్షులు తిరుమల చారి, భీమాలింగం, నర్సయ్యలు, నాయకులు చెన్న రాజేశ్వర్, బడి పోతన్న, కరుణ సాగర్‌రెడ్డి, కోరిపెల్లి రాజారెడ్డి, తోట భోజన్న, శివాకర్, రంజిత్, కొంద్రు మహేష్‌రెడ్డి, నారాయణ, గణేష్, నవీన్, అల్లాడి, నర్సయ్య, నరేష్, గంగాధర్, భూమేష్, మచ్చేందర్, దేవన్న, లింగారెడ్డి, సాయికుమార్‌లు ఉన్నారు.

భారతదేశ విధానాలు ప్రపంచానికే దిక్సూచిగా మారుతున్నాయి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్



విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్

నిర్మల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా కార్యాలయంలో మోదీ 11 ఏళ్ల పాలనపై బుధవారం ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పాల్గొని విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. భారతదేశ విధానాలు ప్రపంచానికే దిక్సూచిగా మారుతున్నాయన్నారు. నరేంద్రమోదీ పాలనలో ఒక దళితుడిని, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన సంగతిని గుర్తు చేశారు. 370 ఆర్టికల్ రద్దు, భారత రాజ్యాంగంలో కాశ్మీర్‌ను భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఒక రక్తపు చుక్క నేలరాలకుండా భారతదేశంలో అతి పెద్ద సమస్యగా ఉన్న రామమందిర్ నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థికశక్తి భారత్ అవతరించిందన్నారు. ఒకే దేశంలో ఎన్నిక విధానాన్ని తీసుకురావడం, యోగాను ప్రపంచ యోగా దినోత్సవంగా చేయడంలో మోదీ సఫలీకృతం అయ్యారని పేర్కొన్నారు. పుల్వామా దాడి సర్జికల్ స్ట్రైక్, పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదుల ఏరివేతల కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, అంజుకుమార్‌రెడ్డి, మెడిసెమ్మె రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్ పాల్గొన్నారు.

భూ భారతి చట్టం అమలుతో సమస్యల శాశ్వత పరిష్కారం

● కలెక్టర్ అభిలాష అభినవ్



సాంగ్విలో భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలు వింటున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

దిలావర్‌పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామంలో బుధవారం నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి భూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. అవసరమైతే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. పునరావాస గ్రామమైన సాంగ్వికి రెవెన్యూ మ్యాప్ అందుబాటులో లేకపోవడంతో గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, త్వరితగతిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూ భారతి సదస్సులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని తమ భూసమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు.

● ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన

మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థుల సంఖ్య, తరగతి గదులు, యూనిఫామ్, పాఠ్య పుస్తకాల పంపిణీ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నాణ్యమైనవిద్యను అందిస్తున్నందున విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, గ్రామస్థులు, ముఖ్యంగా యువకులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆ తరువాత గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులు పూల మొక్కలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, బొమ్మలు, సరైన విద్యా వాతావరణం ఉట్టిపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్ బోర్డ్‌పై చిన్నారులతో ఆంగ్ల అక్షరాలు చదివించారు. పిల్లల నైపుణ్యాలను ప్రశంసించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు. కలెక్టర్ స్వయంగా చిన్నారులకు ఎగ్‌బిర్యానీ వడ్డించారు. బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, డీఈవో పి.రామారావు, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్, ఎంపీడీవో అరుణరాణి, రెవెన్యూ, విద్యాశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

● విద్యాసంస్థల్లో పారిశుధ్యం నిర్లక్ష్యం చేస్తే కఠినచర్యలు

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలలో పారిశుద్ధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే కఠినచర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాంగణంలో పిచ్చిమొక్కలు ఉండటాన్ని గమనించి కేజీబీవీల పర్యవేక్షకురాలు సలోమి కరుణ, పాఠశాల ప్రత్యేకాధికారి అపర్ణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల మైదానం, తరగతి గదులు, వంట ~ది, సామాగ్రి నిల్వగది (స్టోర్ రూమ్), నీటి కుళాయిలు, తదితర సదుపాయాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట డీఈవో పి.రామారావు, కేజీబీవీల పర్యవేక్షకురాలు సలోమి కరుణ, అధికారులు లింబాద్రి, ప్రవీణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● సీఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయండి

నిర్మల్ కైచెన్‌గేట్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సీఎంఆర్ డెలివరీపై అధికారులు, రైస్ మిల్లర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లుల వారీగా కేటాయించిన ధాన్యం, ఇప్పటి వరకు అప్పగించిన బియ్యం తదితర వివరాలను అధికారులు, కలెక్టర్ తెలుసుకున్నారు. సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి దశలో ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రతిరోజు డిప్యూటీ తహసీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా డెలివరీ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీలో అలస్యం చేస్తే సంబంధిత అశధికారులపై చర్యలు తీసుకుంటామని సూచించారు. కేటాయించిన అంచనాలను వేగంగా డెలివరీ పూర్తి చేసిన మిల్లర్లకు మున్ముందు అధికంగా ధాన్యం కేటాయిస్తామని తెలిపారు. ఆలస్యం చేస్తున్న మిల్లర్ల ఆస్తులను బ్లాక్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, మేనేజర్ సుధాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే కేసులు పెడతారా ?

- బీఆర్ఎస్‌కు కేసులు కొత్త కాదు
- అధికారంలోకి వచ్చాక అందరి లెక్కలు తేలుస్తాం
- బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్ కొమ్రేవార్



రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిర్మల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తోందని బీఆర్ఎస్ పార్టీ ముథోల్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ ఆరోపించారు. బుధవారం బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి కొనతం దిలీప్‌ను నిర్మల్ పోలీసులు అరెస్ట్ చేసి పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. కాగా దిలీప్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ కొమురెవార్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కేవలం సోషల్ మీడియాకు సంబంధించిన కేసులో ఒక తీవ్రవాది మాదిరిగా ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. బుధవారం వరకు దిలీప్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడితో నిర్మల్ జిల్లా పోలీసులు అక్రమ కేసులు బనాయించాలని విమర్శించారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి లెక్కలు తెలుస్తామని హెచ్చరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ సుభాష్‌రావు, పార్టీ నిర్మల్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, నాయకులు పీవీ మహేష్‌రెడ్డి, కొరిపెల్లి కృష్ణారెడ్డి, జీవన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

● కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం

భైంసా, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ ముథోల్ సమన్వయ కమిటీ ప్రతినిధి డా. కిరణ్ కోమ్రేవార్ ఆరోపించారు. బుధవారం భైంసాలో విలేకరులతో మాట్లాడారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికార పగ్గాలు చేపట్టిందన్నారు.